క్లుప్తంగా

సీఎం వైఎస్ జగన్‌కు ముస్లింలు అండగా నిలవాలి



ఎమ్మెల్యే ఎలీజాను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం నాయకులు

చింతలపూడి : ముస్లిం మైనార్టీల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం అంజుమన్ మహఫిజుల్ ఇస్లాం కమిటీ నాయకులు ఎమ్మెల్యే ఎలీజాను కలిసి ఖబరస్తాన్‌లో బోరు, మోటారు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే రెండు, మూడు రోజుల్లో బోరు తవ్వించడానికి చర్యలు తీసుకుంటానని, త్వరలోనే మోటారు కూడా మంజూరు చేయిస్తానని ఎలీజా వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ముస్లింల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని ముస్లింలు ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో అంజుమన్ మహఫిజుల్ ఇస్లాం కమిటీ కార్యదర్శి ఎండీ జిలాని, ఎస్కే ఆజాద్, ఎస్‌డీ ఖాజా మొహిద్దీన్, ఎస్‌ఏ రజాక్, ఎస్కే సుబాని, తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక



పల్లికొండ అభిషేక్

కొయ్యలగూడెం : స్థానిక 9వ వార్డులోని ఎంపీపీ స్కూల్లో ఐదో తరగతి చదువుతున్న పల్లికొండ అభిషేక్ ఆరో తరగతిలో ప్రవేశానికిగాను నవదోయ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించాడు. నూటికి 94 మార్కులు సాధించి పెదవేగి నవోదయ పాఠశాలలో సీటు సాధించినట్లు విద్యార్థి తండ్రి రాంపండు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభిషేక్‌ను పలువురు అభినందించారు.

మానవత ఆర్థిక సహాయం

కొయ్యలగూడెం : ఒక వ్యక్తికి కొయ్యలగూడెం మానవత సంస్థ సభ్యులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో పొంగుటూరు గ్రామానికి చెందిన సేకూరి యోహాన్ తలకి గాయం కాగా ఆపరేషన్ నిర్వహించారు. అతని ఆర్థిక పరిస్థితి తెలుసుకుని మానవత సంస్థ సభ్యులు అతని ఇంటి వద్దకు వెళ్లి రూ.3 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షులు బొమ్మ మోహన్, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బవిరిశెట్టి నాగేశ్వరావు, రమేష్, వీఎస్ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం



గురుపూర్ణిమ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు టీవీ రామకృష్ణ దివి విజయసారథి, సయ్యద్ జానీ, కేఎస్ఎస్ సుశీలావతిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లయన్స్ క్లబ్ యూత్ క్యాంప్స్ జిల్లా చైర్మన్ పంతగాని వెంకన్న మాట్లాడుతూ సమాజానికి ఉత్తమ పౌరులు అందించడంలో ఉపాధ్యాయుల కృషి అమోఘమన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కన్నం హనుమంతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

సాగు సాయంగా ఎకరాకు రూ.10 వేలు ఇవ్వాలి

చింతలపూడి : తెలంగాణ ప్రభుత్వం మాదిరిగానే సాగు రైతులకు, కౌలు రైతులకు సాగుసాయంగా ఎకరాకు రూ. 10వేలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే కాలేషా దంతా కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు చింతలపూడి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తక్కిలపాటి ప్రసాద్, ఉల్లాస శీను, చెన్నారావు, అక్కినేని నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

కార్మికుల సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలి

జంగారెడ్డిగూడెం : ఈనెల 12న విజయవాడలో తలపెట్టిన భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కేవీ రమణ పిలుపునిచ్చారు. శ్రీ బాలాజీ తాపీ మేస్త్రీ పనివారల సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీ రమణ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా సంక్షేమ పథకాలు నిలిపివేసిన ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ, దేశవ్యాప్తంగా నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ బోర్డులో జమవుతున్న డబ్బును కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలనే ఆలోచన వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 12వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సదస్సుకు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జగనన్న సురక్షతో అందరికీ సంక్షేమ ఫలాలు



టి.నరసాపురం : అప్పలరాజుగూడెంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



ద్వారకాతిరుమల : జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

టి.నరసాపురం : సంక్షేమ ఫలాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందాలనేది జగనన్న సురక్ష లక్ష్యమని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని అప్పలరాజుగూడెంలో సోమవారం నిర్వహించిన సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురికి ఉచితంగా పలు రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ అర్హత ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందలేకపోయినా వారిని గుర్తించి లబ్ధి చేకూరుస్తున్నట్లు వివరించారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఉచితంగా ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఎవరైనా చనిపోతేనే వారి స్థానంలో కొత్తవారికి పింఛన్ ఇచ్చేవారు అని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి వారికి సంక్షేమ ఫలాలు అందడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దారబోయిన లక్ష్మి వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు సహకార సంఘం చైర్మన్ వాసిరెడ్డి మధు, పార్టీ మండల కన్వీనర్ శ్రీను రాజు, సర్పంచ్ జిల్లా మూర్తి ఎంపీటీసీ కర్రి రామభాస్కర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సుపరిపాలనే జగనన్న సురక్ష లక్ష్యం

ద్వారకాతిరుమల: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని చేకూర్చేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకాతిరుమలలోని సచివాలయం-2లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, ఆ సమస్యలను దాదాపుగా పరిష్కరించామన్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. అనంతరం పలువురికి కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉక్కుర్తి వెంకట్రావు, మండల సచివాలయాల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, చిలుకూరి చంద్రం, సర్పంచ్ కుంటం స్వర్ణలత తదితరులున్నారు.

జగనన్న సురక్ష.. పేద కుటుంబాలకు శ్రీరామరక్ష

కొయ్యలగూడెం : జగనన్న సురక్ష పేద కుటుంబాలకు శ్రీరామరక్షగా నిలుస్తుందని జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మీ పేర్కొన్నారు. అచ్యుతాపురం గ్రామంలో సోమవారం తహసీల్దార్ పాసం నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె స్టేట్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవితో కలసి హాజరయ్యారు. 910 కుటుంబాలకు గాను 805 కుటుంబాల సర్వే పూర్తి చేసి దరఖాస్తులు చేసుకున్న అర్హులకు అందరికీ వివిధ సర్టిఫికెట్లను అందించినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దిపాటి నాగమణి, హిస్టరీ కార్పొరేషన్ డైరెక్టర్ చిక్కాల మంగతాయారు, ఎంపీటీసీ మందపాటి కుమారి, సీహెచ్ దుర్గాప్రసాద్, ఎం.తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాలు

జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని గురవాయిగూడెం, ఎ.పోలవరం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుబ్బల సత్యవేణి, బుద్దాల సీతారామరాజు, గోలి వెంకటేశ్వరీ, ఎంపీటీసీ కొయ్య రమారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, వైఎస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, మండల ప్రత్యేకాధికారి రాము, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, తహసీల్దార్ స్లీవజోజి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

కామవరపుకోట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. సోమవారం కామవరపుకోట సచివాలయం-1 ఆవరణలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పలువురికి ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు ధ్రువీకరణ పత్రాల కొరకు 469 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో కె.శ్రీదేవి తెలిపారు. కామవరపుకోట పంచాయతీ సెక్రెటరీ జీడి శ్రీనివాసరావు, సర్పంచ్ కరిపోతు అనూష, ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, ఎంపీటీసీలు తమ్మిశెట్టి గిరిజ, మేడంకి పద్మ, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే కరిముల్లా అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం రూరల్: అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షకార్యక్రమం ప్రారంభించినట్లు ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. పోలవరం సచివాలయం-1 వద్ద సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి సమావేశం సర్పంచ్ పొడుం పుష్ప అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను మండల ప్రత్యేకాధికారి, ఐటీడీఏ పీవో జీవీవీ సత్యనారాయణ, తెలియజేశారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు బుగ్గా మురళీకృష్ణ ఎంపీటీసీలు కాశీ ధనలక్ష్మి, యామల శ్రీదేవి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కే జాన్, పంచాయతీ ఉప సర్పంచ్ కోరసిక శ్రీను, అధికారులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : అచ్చియ్యపాలెంలో సోమవారం జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్‌లను అర్హులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష షెడ్యూల్

కుకునూరు : ఈ నెల 4 నుంచి 21వ తేదీ వరకు జగనన్న సురక్షపథకం మండలంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4న మారేడుబాక, 6న ప్రగడవరం, 7న వింజరం, 10న మాధవరం, 11న దాచారం, 12న అమరవరం, 13న గొమ్ముగూడెం, 15న ఉప్పేరు, 17న శ్రీధరవేలేరు, 18న కుకునూరు-2, 19న తొండిపాక, 21న కుకునూరు - 1 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష నిర్వహిస్తారన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం



చింతలపూడి : రేచర్లలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న దృశ్యం

చింతలపూడి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం పేదలకు వరం అని ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. మండలంలోని రేచర్ల సచివాలయం పరిధిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు వివిధ రకాలైన ధ్రువపత్రాలను ఎంపీపీ రాంబాబు నాయక్‌తో కలిసి అందచేశారు. మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో రవి కుమార్ మాట్లాడుతూ రేచర్ల గ్రామంలో 428 మందికి ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందచేసినట్లు తెలిపారు. మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్ కె.శివ రామకృష్ణ, ఉప సర్పంచ్ బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెం : అచ్యుతాపురంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



జంగారెడ్డిగూడెం రూరల్ : ఎ.పోలవరంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కామవరపుకోట : లబ్ధిదారులకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం



పోలవరం రూరల్ : పోలవరంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత



బుట్టాయగూడెం : అచ్చియ్యపాలెంలో అర్హులకు సర్టిఫికెట్‌లు అందిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు




ద్వారకాతిరుమల : తిమ్మాపురంలో సాయిబాబాకు పూజలు చేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే వెంకట్రావు



జంగారెడ్డిగూడెం రూరల్ : గురవాయిగూడెంలో దత్తాత్రేయ స్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న పూజలు



జంగారెడ్డిగూడెం : దత్తాశ్రమంలో దత్తహోమం నిర్వహిస్తున్న దృశ్యం



పోలవరం రూరల్ : విశేషాలంకరణలో దర్శనమిచ్చిన కన్నాపురం అడ్డరోడ్డు వద్ద ఆలయంలో సాయిబాబా



కామవరపుకోట షిర్డీ సాయినాథుడికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించిన దృశ్యం

ద్వారకాతిరుమల: షిర్డీ సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. మండలంలోని ద్వారకాతిరుమల, తిమ్మాపురం గ్రామాల్లోని ఆలయాల్లో జరిగిన వేడుకలు భక్తులకు కనువిందు చేశాయి. ఉదయం నుంచి ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే పలు భజన మండలి సభ్యులు చేసిన భజనలతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. మధ్యాహ్నం ద్వారకాతిరుమలలో ఆలయ నిర్వాహకుడు పుప్పాల మురళీధరరావు, తిమ్మాపురంలో బోళ్ల శ్రీను ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. తిమ్మాపురంలో జరిగిన వేడుకల్లో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పాల్గొని, బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కుకునూరు : గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కుకునూరు సాయిబాబా ఆలయంలో బాబా వారి విగ్రహానికి గోదావరి జలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శతనామావళి పూజ జరిపారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు.

టి.నరసాపురం : గురు పౌర్ణమి వేడుకను మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు ఘనంగా నిర్వహించారు. టి.నరసాపురం, అప్పలరాజుగూడెం, మక్కినవారిగూడెం, బొర్రంపాలెం, మల్లుకుంట, గురువాయిగూడెం, కేతవరం గ్రామాలలో షిర్డీ సాయిబాబా ఆలయాల వద్ద బాబాకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురవాయిగుడెం, బొర్రంపాలెం తదితర గ్రామాల్లో భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.

పోలవరం రూరల్ పోలవరంలోని షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద, కన్నాపురం అడ్డరోడ్డు వద్ద గల షిర్డీ సాయిబాబా ఆలయలాలో బాబావారికి తెల్లవారుజామునుంచి పంచామృత అభిషేకాలు, విభూది అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కన్నాపురం అడ్డరోడ్డు వద్ద గల సాయిబాబా ఆలయం వద్ద సాయిరాం బట్టల మూటల వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు.

జంగారెడ్డిగూడెం రూరల్ : గురవాయిగూడెం శ్రీఅయ్యప్ప క్షేత్రంలో ఉపాలయంలో ఉన్న దత్తాత్రేయ స్వామి వారికి అర్చకులు వెంకట శివరామకృష్ణ అభిషేకాలు నిర్వహించారు. మేద దక్షిణా మూర్తి హోమాన్ని వేద మంత్రాలతో నిర్వహించారు. మద్ది ఆలయ ఈవో ఆకుల కొండలరావు బాబావారిని దర్శించుకున్నారు. లక్కవరం సాయి మందిరంలో సాయివ్రతాలు నిర్వహించారు. ఆలయ అన్నదాన కమిటీ చైర్మన్ మహంకాళి కృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయంలో చండీహోమం

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ పౌర్ణమిని పురస్కరించుకుని చండీహోమం నిర్వహించారు. తొలుత ఆలయంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, మండపారాధన, నూకాలమ్మ అమ్మవారికి షోడశోపచారాలతో పూజ, కుంకుమపూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు మనోజ్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం చండీహోమం నిర్వహించారు. హరే శ్రీనివాస భక్తులు పాలపొంగళ్ళు సమర్పించారు. స్థానిక సుబ్బంపేట రోడ్డులో గల షిర్డీ సాయినాథుని ఆలయంలో ప్రధానార్చకులు మోహన్‌శర్మ, వెంకటేశ్వర్లు శర్మ బాబా వారికి అభిషేకాలు నిర్వహించారు. దత్తాత్రేయుని ఆలయంలో పూజలు చేశారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆలయంలోనూ, స్థానిక ఏలూరు రోడ్డులో ఉన్న సాయిబాబా స్థూపం వద్ద, ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగారెడ్డిగూడెం శ్రీ జయలక్ష్మి మాత శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి దత్తాశ్రమంలో ప్రత్యేక పూజలు, దత్త హోమం నిర్వహించారు. పట్టణంలోని విజయదుర్గ అమ్మవారి ఆలయంలో 4వ చండీహోమం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు మారిశెట్టి రాధాకృష్ణ మాట్లాడుతూ మూలా నక్షత్రం సందర్భంగా చండీహోమం నిర్వహించినట్లు తెలిపారు.

కామవరపుకోట: స్థానిక అఖిల గాండ్ల తెలు కుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో సాయిబాబా మందిరం వద్ద అర్చకులు సుదర్శన శర్మ భక్తులకు ప్రత్యేక హారతులు అభిషేకాలు అర్చనలు నిర్వహించడంతోపాటు సాయంత్రం శిరిడి సాయిబాబా వారిని పల్లకిలో ఊరేగించారు. అనంతరం తేలీల సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. తేలిల సంఘ ప్రెసిడెంట్ బొల్లు వెంకటేశ్వరరావు, బొల్లు వెంకట సత్యనారాయణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నేడు పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పర్యటన

బుట్టాయగూడెం : పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మంగళవారం పర్యటన వివరాలను ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. ఉదయం 7 గంటలకు జీలుగుమిల్లి మండలంలో పి. అంకంపాలెంలో నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలరాజు పాల్గొంటారన్నారు. అలాగే ఉదయం 9 గంటలకు బర్రింకలపాడు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన అమ్మ ఒడి కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఉదయం 11 గంటకు బుట్టాయగూడెం మండలం నూతిరామన్నపాలెంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొంటారని పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు బుట్టాయగూడెం-1 లో జరుగుతున్న జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

యువకుడికి గాయాలు

బుట్టాయగూడెం : ప్రమాదవశాత్తూ ద్విచక్రవాహనం అదుపు తప్పి ఒక యువకుడి కాలు విరిగింది. రెడ్డిగణపవరానికి చెందిన సురేంద్ర అనే యువకుడు బుట్టాయగూడెం వెళ్లి తిరిగి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో రెడ్డిగణపవరం సమీపంలో ప్రమాదవశాత్తూ వాహనం బోదెలోకి వెళ్లింది. దీనితో కిందపడ్డ సురేంద్రకు కాలు విరగడంతో వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ప్రభుత్వాస్పత్రికి స్థానికులు తరలించారు.

వృద్ధుడికి చక్రాల కుర్చీ అందజేత

కామవరపుకోట : సాగిపాడుకు చెందిన గోగులక్ష్మయ్య వృద్ధాప్యంలో నడవటానికి ఇబ్బంది పడటంతో సోమవారం దాతల సహకారంతో సోషల్ వర్క్ టీం సభ్యులు రెండు చక్రాల కుర్చీ అందజేశారు. సోషల్ వర్కర్ టీం సభ్యులు వీరమల్ల మధు మాట్లాడుతూ కష్టంలో ఉన్నవారికి తమ వంతు సహాయం అందజేయడంతో పాటు దాతల ద్వారా సహాయం అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. సహాయ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సునీల్, వాసు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు



ధర్మాజీగూడెంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకుల అందజేత

లింగపాలెం : వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు సోమవారం ధర్మాజీగూడెం వాసవీ క్లబ్, వనిత డైమండ్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు సిల్వర్ స్టార్ కేసీజీఎఫ్ పి.శివ కుమార్, వైస్ అడిషనల్ కోశాధికారి మద్దుల పవన్‌కుమార్, బి.ప్రకాశరావు చేతుల మీదగా పేద మహిళలకు, రైతులకు పలుగు, పార, నిత్యవసర సరుకులు, చీరలు, బెంచీలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సోమిశెట్టి గంగాధరావు, కార్యదర్శి కె.పురుషోత్తం, సమయమంతుల బలరామకృష్ణ, పి.పుష్పకుమారి, రమాదేవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ లబ్ధి

- చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా
- భోగోలు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

లింగపాలెం : ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. లింగపాలెం మండలం భోగోలు గ్రామంలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వర్షంలో సైతం ఎమ్మెల్యే ఎలీజా, స్థానిక సర్పంచ్ తాడేపల్లి శాంతరావు పార్టీనాయకులతో కలసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు భవిష్యత్ తరానికి ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహనరెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ కె.రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఇనుగంటి సతీష్, రావి కొండయ్య, బొంతు లింగారావు, నారిశెట్టి రామారావు, దయాల షరీన్‌బాబు, కె.ఆనంద్, మేకల రాజు, అధికారులు పాల్గొన్నారు.